బలగం BALAGAM TV
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ ఆదివారం 30 నవంబర్ 2025 | www.balagamtv.com | పేజీలు 4

## ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్య ప్రభావం

- దేశవ్యాప్తంగా 338 సర్వీసులపై ప్రభావం

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో తలెత్తిన అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ లోపం భారత విమానయాన రంగానికూ చేరింది. దేశవ్యాప్తంగా మొత్తం 338 విమానాలు ఈ సమస్యతో ప్రభావితమైనట్లు లిలిడీజీసీఏలిలి ప్రకటించింది. అయితే వీటిలో 270 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పూర్తయిందనిలిలి అధికారులు స్పష్టం చేశారు.

యూరోపియన్ యూనియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ ఆదేశాల మేరకు ప్రపంచవ్యాప్తంగా ఏ320 సిరీస్ విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ తప్పనిసరి అయ్యింది. ఫ్లైట్ కంట్రోల్ సిస్టమ్‌లో కీలకమైన లిలిఎలివేటర్ అండ్ ఐలరాన్ కంప్యూటర్ లోపం బయటపడటంతోనే ఈ అత్యవసర నిర్ణయం తీసుకున్నారు. దీంతో సుమారు లిలి6,000 విమానాలు ప్రపంచవ్యాప్తంగాలిలి ప్రభావితమయ్యాయి.

డీజీసీఏ వివరాల ప్రకారం ఇండిగోలిలి: ప్రభావితమైన 200 విమానాల్లో 160కి అప్‌డేట్ పూర్తి

ఎయిర్ ఇండియాలి : 113 విమానాల్లో 42కి అప్‌డేట్

మిగితా 2వ పేజీలో



## 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

- 2047 నాటికి 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అవసరం
- గ్లోబల్ టెండర్ల ద్వారానే బిడ్ల ఖరారు
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు
- విద్యుత్ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన గత సర్కార్
- గ్రిడ్ల బేస్ లోడ్ కోసం థర్మల్ విద్యుత్ అనివార్యం
- సోలార్, హైడెల్ విద్యుత్ ప్రాజెక్ట్‌లపై ప్రత్యేక దృష్టి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ప్రజాభవన్‌లో విద్యుత్ శాఖపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన విద్యుత్ అవసరాలు, భవిష్యత్ ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. త్రీ ట్రిలియన్ ఎకానమీ సాధించాలంటే 2047 నాటికి రాష్ట్రానికి 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. ఇందులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వినియోగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

2014 నుండి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 14.2 శాతం వృద్ధి రేటుతో పెరుగుతోందని భట్టి వివరించారు.

2021-2024 మధ్య డిమాండ్ 5.44 శాతం, 2024%-%25 నాటికి అది 9.4 శాతం అవుతుందని చెప్పారు.

2025-2035 వరకు సగటున 6.4 శాతం వృద్ధి ఉండే అవకాశం ఉందని తెలిపారు. మొత్తం మీద 8.50 శాతం డిమాండ్ గ్రోత్ రేట్ నమోదవుతుందని అంచనా వేశారు.

**2026 నాటికి 24,766 మెగావాట్ల సామర్థ్యం**

రాష్ట్రంలో 2026 నాటికి 24,766 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. డేటా సెంటర్లు, ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన, మెట్రో వంటి పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం వల్ల విద్యుత్ అవసరం భారీగా పెరుగుతుందని భట్టి తెలిపారు. డేటా సెంటర్ల విస్తరణతో హైదరాబాద్ ప్రపంచస్థాయి హబ్‌గా మారుతుందని, దానికి అవసరమైన విద్యుత్ మౌలిక వసతులు సిద్ధం చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. పెట్టుబడుల వృద్ధికి నిరంతర విద్యుత్ సరఫరా కీలకమని స్పష్టం చేశారు.


## అర్ధరాత్రి వరకు క్యూలైన్లలో..

- పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు
- నేడు పత్రాల పరిశీలన
- 3 వరకు ఉపసంహరణ
- 11న పోలింగ్..అదేరోజు కౌంటింగ్

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

తొలివిడత పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు చివరిరోజు నామినేషన్ల దాఖలుకు అర్ధరాత్రిళ్ళ వరకు క్యూలైన్లలో వేచి ఉండటం గమనార్హం. తొలివిడత 'పంచాయతీ' 189 మండలాల్లో, 4,236 గ్రామాల్లో, సర్పంచ్ పదవుల కోసం శుక్రవారంనాటికి 8,198 మంది, 37,440 మంది వార్డు సభ్యుల ఎన్నిక కోసం కేవలం 11,502 మంది మాత్రమే నామినేషన్లు వేశారు. పార్టీల మద్దతు ఎవరికి ఇస్తారో లెక్క తేలకపోవడంతో చివరి రోజైన శనివారం ఆశావహులు అందరూ నామినేషన్ల దాఖలుకు క్యూ కట్టారు. దీంతో అధికారులు ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఇక పార్టీల నేతలు చివరి నిముషంలో వార్డు సభ్యుల్నీ అలెర్ట్ చేశారు. దీనితో ముందస్తుగా అక్కడ కూడా ఆశావహు లంతా నామినేషన్లకు 'క్యూ' కట్టారు. వికారా బాద్ జిల్లా తాండూరు మండలంలో సర్పంచి, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 8 గంటల తర్వాత కూడా కొనసాగుతూనే ఉంది. జినుగుర్తి క్లస్టర్ కేంద్రంలో జినుగుర్తి, సంకిరెడ్డిపల్లి, ఉదండా పూర్, గుండ్లమడుగుతండా, మైసమ్మతండా అభ్యర్థులు, సిరిగిరిపేటలో అల్లాపూర్, సిరిగిరి పేట్, వీరారెడ్డిపల్లి, రాంపూర్, రాంపూర్ తండాకు చెందిన అభ్యర్థులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పిం చేందుకు 'క్యూ'లో ఉన్నారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 తర్వాత కూడా ఇక్కడ నామినేషన్ల ప్రక్రియ కొనసాగు తున్నదని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండ లం సిద్ధాపూర్ కేంద్రంలో చీకటిపడిన తర్వాత కూడా ఓటర్ల తరహాలో అభ్యర్థులు క్యూలైన్లలో నిలుచుని ఉన్నారు. జినుగుర్తి క్లస్టర్ కేంద్రంలోనూ ఫ్లడ్‌లైట్ల వెలుతురులో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. మొత్తం నామినేషన్ల దాఖలు ప్రక్రియ పూర్తయ్యేందుకు అర్ధరాత్రి దాటుతుందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు అంచనా వేస్తున్నారు. పూర్తి వివరాలు ఆదివారం తెల్లవారుజామునకు కానీ వెల్లడించలేమని తేల్చిచెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల అధికారులు ఆదివారం నామినేషన్ల పరిశీలన పూర్తిచేసి, అర్హులైన అభ్యర్థుల్ని ప్రకటిస్తారు. డిసెంబర్ 1న అనర్హుల అప్పీళ్లకు అవకాశం ఇస్తారు. 2వ తేదీ అప్పీళ్లు పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంది. అది పూర్తయ్యాక, అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాలను ఎన్నికల అధికారులు ప్రకటిస్తారు. ఆ తర్వాత ఆరు రోజులపాటు అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేసుకుంటారు. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 11న పోలింగ్, అదేరోజు మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్, విజేతల ప్రకటన, ఆ వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక చకచకా జరుగుతాయి. ఏకగ్రీవాల కోసం అనేక గ్రామాల్లో చివరి వరకు నామినేషన్లు దాఖలు చేయలేదు. పలుచోట్ల 'లెక్కలు' తేలకపోవడంతో అభ్యర్థులు చివరి నిముషంలో నామినేషన్ల దాఖలుకు 'క్యూ' కట్టినట్టు సమాచారం. డిసెంబర్ 3న ఏ గ్రామంలో ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉంటారనే విషయంపై స్పష్టత వస్తుంది. అప్పటి వరకు అభ్యర్థుల దాగుడుమూతలు కొనసాగుతూనే ఉంటాయి!! .

## రేపటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



- పది బిల్లుల ఆమోదానికి జాబితా
- నేడు అఖిలపక్ష సమావేశం

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్న వేళ, ఈసారి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రత్యేకించి ఓటర్ల జాబితాల సవరణ (సర్) అంశంపై తీవ్రస్థాయిలో దాడి చేసేందుకు సన్నాహాలు పూర్తి చేశాయి. సర్ ప్రక్రియలో జరిగాయని ఆరోపిస్తున్న అవకతవకలు, ఒత్తిళ్ల కారణంగా బూత్ లెవల్ అధికారుల మరణాలపై విపక్షాలు ఉభయ సభల్లో స్వరాన్ని మరింత ఉధృతం చేయనున్నాయి.

**నేడు అఖిలపక్ష సమావేశం**

సమావేశాల నేపథ్యంలో ప్రభుత్వం ఆదివారం ఉదయం 11 గంటలకు అఖిలపక్ష భేటీ నిర్వహించనుంది. అనంతరం సభా వ్యవహారాల మండలి ) సమావేశం జరుగుతుంది. సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీల సహకారం కోరనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇండియా కూటమి తరఫున పలు పార్టీల ఫ్లోర్ లీడర్లు సోమవారం ఉదయం రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో సమావేశం కానున్నారు. సర్‌ను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఓట్ల చోరీ, బూత్ అధికారుల మరణాలు, కింది స్థాయి సిబ్బందిపై ఒత్తిళ్లను ప్రధాన అంశాలుగా ప్రస్తావించేందుకు సిద్ధమయ్యాయి.

ప్రభుత్వం అయితే సర్ ఒక సాధారణ, ఎన్నికలకు ముందు జరిగే నియమిత ప్రక్రియ అని, నిజమైన ఓటర్ల పరిరక్షణ, నకిలీ ఓట్ల తొలగింపు కోసం ఇది అవసరమని స్పష్టం చేయనుంది.

**బీహార్ ఎన్నికల తర్వాత తొలి సెషన్**

బీహార్ ఎన్నికల అనంతరం జరుగుతున్న తొలి పార్లమెంట్ సమావేశాలు కావడంతో ఇవి బీజేపీ, ఎన్డీఏకెందు కూడ కీలకంగా మారాయి. ఈ సమావేశాలు డిసెంబర్ 19 వరకు కొనసాగనున్నాయి.

**పది కీలక బిల్లులు**

ఈసారి శీతాకాల సెషన్‌లో పది ప్రధాన బిల్లులను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సంకల్పించింది.

వాటిలో అణు ఇంధన రంగం సంస్కరణలు, ఉన్నత విద్యా మార్పులు, కార్పొరేట్ లా సవరణలు, సెక్యూరిటీస్ మార్కెట్ బిల్లువంటి ముఖ్య చట్టాలు ఉన్నాయి.



## కేసీఆర్ దీక్ష చరిత్రాత్మక ఘట్టం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో ఒక చారిత్రక ఘట్టమని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 2009లో కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ దీక్షే సమరయాత్రకు నాంది పలికిందని కేటీఆర్ గుర్తుచేశారు."స్వాతంత్ర్య ఉద్యమంలో సిపాయిల తిరుగుబాటుకు, ఉప్పు సత్యాగ్రహానికి ఏ స్థానం ఉందో తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దీక్షకు అదే ప్రాధాన్యం ఉంది" అని వ్యాఖ్యానించారు.

తమ పార్టీ అధినేత కేసీఆర్ 2009లో చేసిన దీక్ష గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఆనాడు ఆ ఉద్యమంలో ఎక్కడున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. మూడు తరాలను ముంచిన కాంగ్రెస్ పార్టీయే తెలంగాణకు శాశ్వత శత్రువు అని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా ఈ ప్రాంతాన్ని బలవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసి, ఉద్యమకారులను కాల్చి చంపిందని వాపోయారు. ఆ తర్వాత గెలిచిన తెలంగాణ ప్రజా సమితి 11 మంది ఎంపీలను కాంగ్రెస్‌లో కలుపుకుని తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను చంపేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. అనంతరం మలి దశ ఉద్యమంలోనూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నీరుగార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎజెండాగా 2004లో బీఆర్ఎస్ (నాడు టీఆర్ఎస్) నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు ప్రోత్సహించిందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించకుండా నాడు రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న ఆ పార్టీ నిర్లక్ష్యం చేస్తుండటంతో విశ్వాసానికి విశ్వరూపం, మొండి, జగమొండి అయిన కేసీఆర్ 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారని తెలిపారు. దీంతో ఆ ఏడాది డిసెంబర్ 9న నాటి కేంద్ర హోంశాఖ మంత్రి చిదంబరం పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియపై ప్రకటన చేశారని వివరించారు. కేసీఆర్ దొంగదీక్ష చేశారంటూ ఏనాడు తెలంగాణ ఉద్యమంలో లేని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసింది దొంగ దీక్షే అయితే నాడు ఆ దీక్షను విరమించాలంటూ పార్లమెంటు సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని హోం మంత్రి చిదంబరం ఎందుకు విజ్ఞప్తి చేశారని ఆయన ప్రశ్నించారు. తొలి దశ ఉద్యమంలో తొలి శత్రువుగా మారిన కాంగ్రెస్ తెలంగాణకు శాశ్వత శత్రువుగా ఉన్నదని చెప్పారు.

మిగితా 2వ పేజీలో

## 9న డ్రోన్‌షో

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

### ముగింపు సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ప్రయత్నం

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 9న జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మి ట్ ముగింపు సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పేలా డ్రోన్ షో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఒకేసారి మూడు వేల డ్రోన్లతో ఆకాశంలో 'తెలంగాణ ఈస్ రైజింగ్, కమ్. జాయిన్ ద రైజ్' అనే అక్షరాల సమాహారం ఆవిష్క రించేలా డ్రోన్ షో నిర్వహించను న్నారు. ఇప్పటి వరకు డ్రోన్లతో ఆకాశంలో అత్యంత పొడవైన వాక్యాన్ని ప్రదర్శించిన రికార్డు యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ అబుదాబీ పేరిట ఉంది. 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 2,131 డ్రోన్లతో 'హ్యాపీ న్యూఇయర్' అనే వాక్యాన్ని ప్రదర్శించి ఈ రికార్డును అందుకుంది. అంతకు మించిన సంఖ్యలో డ్రోన్లను ఉపయోగించి గ్లోబల్ సమ్మి ట్ ముగింపు వేడుకల్లో అద్భుతమైన డ్రోన్ షో నిర్వహించ నుంది. డ్రోన్‌షోతో తెలంగాణ రైజింగ్ నినాదాన్ని గగనతలంలో ప్రద ర్శించి ప్రపంచ రికార్డు అధిగమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది.

## రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

బలగం టీవీ, పెద్దపల్లి

దాదాపు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ చివరకు సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిరంతర ప్రయత్నాల ఫలితంగా ఈ కీలక రైల్వే సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయడం స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

**రూ. 4 వేల కోట్ల ప్రాజెక్ట్**

ఈ ప్రతిష్టాత్మక రైల్వే మార్గానికి సంబంధించిన డిపిఆర్ ఇప్పటికే సిద్ధమైంది. సుమారు రూ. 4,000 కోట్లు వ్యయంతో రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌ను త్వరలో ప్రారంభించేందుకు రైల్వే శాఖ ముందుకు రావడం "చారిత్రక నిర్ణయం"గా ఎంపీ వంశీకృష్ణ అభివర్ణించారు. సింగరేణి కార్మికులకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయి, బొగ్గు రవాణా మరింత వేగవంతం అవుతుంది, సింగరేణి ప్రాంత ప్రజలకు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ లభిస్తుంది

**సమ్మక్క-సారక్క జాతరకు ప్రత్యేక వరం**

దేశవ్యాప్తంగా లక్షలాది భక్తులు తరలివచ్చే మేడారం సమ్మక్క-సారక్క జాతరకు ఈ రైల్వే లైన్ విస్తృతంగా ఉపయోగపడనుంది. మంథని, మేడారం ప్రాంతాలకు ప్రత్యేక కనెక్టివిటీ కలగడంతో ప్రయాణికులకు ఇది కీలక అవకాశంగా నిలుస్తుందని ఎంపీ తెలిపారు.

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం గత పదేళ్లలో వెనుకబడిందని, దానిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రైల్వేలు, రహదారులు, జాతీయ రహదారి-63 అభివృద్ధిని ప్రధాన అజెండాగా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రైల్వే లైన్ ఆ లక్ష్యం సాధనలో కీలక మైలురాయిగా నిలుస్తుందని వంశీకృష్ణ స్పష్టం చేశారు.

## విద్యుత్ గణాంకాల్లో గందరగోళం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై హరీశ్‌రావు సెటైర్లు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో



విద్యుత్ శాఖ విడుదల చేసిన వివిధ పత్రాల్లో లెక్కలు పొంతన లేకుండా ఉన్నాయంటూ డిప్యూటీ సీఎం మరియు ఎనర్జీ మంత్రి భట్టి విక్రమార్కను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టీ. హరీశ్‌రావు నిలదీశారు. అసెంబ్లీలో విడుదల చేసిన స్టేట్ పవర్ సెక్టార్ శ్వేతపత్రం, తాజాగా ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ%-%2025, అలాగే శనివారం పవర్ సమీక్షలో ప్రదర్శించిన పవర్ పాయింట్ గణాంకాలు ఇవన్నీ ఒకదానికి మరొకటి సరిపోకపోవడం ప్రభుత్వ సామర్థ్యాన్ని ప్రశ్నించే అంశమని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

డిప్యూటీ సీఎంగా, విద్యుత్ మంత్రిగా రెండేళ్లు పూర్తయినా, శాఖ విషయాలపై భట్టి విక్రమార్కకు అవగాహన లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని హరీశ్‌రావు విమర్శించారు. ఇతరులను "అన్ ఫిట్ ఫర్ పాలిటిక్స్" అనడంలో ముందు తన సమర్థత నిరూపించుకోవాలని ఎద్దేవా చేశారు. విడుదల చేసే ప్రతి నివేదికలో వేర్వేరు లెక్కలు చూపించబడుతున్నాయని, ఇది శాఖలో సమన్వయం లోపాన్ని స్పష్టం చేస్తోందన్నారు. "మీ అధికారులే ప్రతి సందర్భంలో వేర్వేరు గణాంకాలు మీ చేతుల మీదుగానే విడుదల చేస్తుంటే%ొ% మంత్రికి కనీస అవగాహన ఉన్నా ఈ తప్పులు బయటపడేవా?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కమీషన్ల మీదే ప్రభుత్వ దృష్టి ఉండడంతో పాలసీలపై దృష్టి లేకుండా పోయిందని విమర్శిస్తూ, "పాలసీలపై నిజమైన శ్రద్ధ ఉంటే ఇలాంటి గందరగోళాలు జరగవు" అని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు ఈ విమర్శలను 'ఎక్స్' వేదికగా వ్యక్తం చేస్తూ, గత రెండేళ్లలో ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు, ఇప్పుడు వెల్లడించిన సంఖ్యలు పరస్పరం ఎలా భిన్నంగా ఉన్నాయో కొన్ని ఉదాహరణలు కూడా జత చేశారు.

## తరలిరండి- ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

తరలిరండి- ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి.." అన్న నినాదంతో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచంలో పేరొందిన ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ రంగ నిపుణులు హాజరుకానున్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ లో జరగనున్న ఈ సదస్సు నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైదరాబాద్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖులకు ఆహ్వా నాలు పంపించారు. ఇందుకోసం దేశ విదేశాలకు చెందిన దాదాపు 3 వేల మంది ప్రముఖులకు ప్రభుత్వం ఆహ్వానిస్తోంది.

బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్ గారు, ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్ గారు, పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా గారు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయల్ ఫ్యామిలీ సభ్యులు, వివిధ కంపెనీల అంతర్జాతీయ స్థాయి సీఈఓలు సదస్సుకు హాజరవుతున్నట్టు ఇప్పటికే సమాచారం పంపించారు.

యూఏఈ రాజవంశానికి చెందిన, ఎమిరేట్స్ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్స్ డైరెక్టర్ షేఖ్ తారిక్ బిన్ ఫైజల్ అల్ ఖసిమి గారు, రస్ అల్ ఖైమా ప్రతినిధులు, డుయిష్ బోర్సే గ్రూప్ హెడ్ లుడ్విగ్ హింజెల్మన్, ఎగ్రిషన్ వ్యవస్థాపక భాగస్వామి విన్సన్ , మాండయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ గ్రూప్ సీఈఓ బెన్నెట్ నియో తో పాటు పలు టెక్ కంపెనీల సీఈవోలు, పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ సదస్సులో పాల్గొనడానికి ఇప్పటికే సంసిద్ధతను తెలియజేశారు.

'2047 నాటికి వికసిత్ భారత్ - జాతీయ వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం తయారు చేసింది. ఆర్థిక వృద్ధి, అన్ని రంగాల ప్రగతి, సంక్షేమం, సాధికారత, సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా భవిష్యత్తు తెలంగాణకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. ఈ లక్ష్యాలను.. ప్రభుత్వం సంకల్పాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025ను నిర్వహిస్తున్నాం. తప్పకుండా తరలిరండి..' అని ముఖ్యమంత్రి పేరిట సందేశంతో ఆహ్వాన లేఖలు పంపించారు.

తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించడం, పెట్టుబడులకు గమ్యస్థానంగా రూపొందిన ఇక్కడి వాతావరణం, విధానాలు, స్పష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర అభివృద్ధి సాధన అంశాలను ఈ వేదికగా చాటి చెప్పాలని ప్రభుత్వం సంకల్పించింది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. తర్వాత ఈనెల 13న ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం, గ్రెటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ లయనెల్ మెస్సీ హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన పాల్గొనే వేడుకలోనే ప్రత్యేక ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహిస్తారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ఇది ప్రత్యేక ఆకర్షణగా, ముగింపు ఘట్టంగా నిలువనుంది.



## మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు

- నాయకత్వ మార్పుపై హైకమాండ్ నిర్ణయాన్ని గౌరవిస్తాం
- సిద్ధరామయ్య-డీకే సంయుక్త ప్రకటన

బలగం టీవీ, బెంగళూరు బ్యూరో

కర్ణాటకలో సీఎం పదవి మార్పు దిశగా జరుగుతున్న రాజకీయ చర్చల మధ్య ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ బ్రేక్‌ఫాస్ట్ భేటీ నిర్వహించారు. ఈ భేటీ అనంతరం ఇద్దరు నాయకులు సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానిని గౌరవిస్తామని ప్రకటించారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, ఇకముందూ ఉండబోవని స్పష్టం చేశారు.

ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో తమకు విభేదాలున్నాయన్న ప్రచారాన్ని సీఎం సిద్ధరామయ్య కొట్టిపారేశారు. "మా ఇద్దరి మధ్య గతంలోనూ, భవిష్యత్తులోనూ ఎలాంటి విభేదాలు లేవు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే ఇద్దరి ప్రధాన లక్ష్యం" అని సీఎం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలపై చర్చించుకున్నామని చెప్పారు. మీడియా పుట్టించిన గందరగోళం తప్ప ఇతర సమస్యలేదని స్పష్టం చేశారు.నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకున్నా తాము పాటిస్తామని సీఎం అన్నారు."కొంతమంది ఎమ్మెల్యేలు మంత్రిత్వం కోరుతూ ఢిల్లీకి వెళ్లి ఉండవచ్చు. దాంతో నాయకత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్లుకాదు" అని ఆయన వివరించారు. బీజేపీ-జేడీఎస్ అవిశ్వాస తీర్మానాల



## మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వలేం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించే అవకాశాలు లేవని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ జాతరకూ కేంద్రం ఇప్పటివరకు జాతీయ హోదా ఇవ్వలేదని చెప్పారు. నవంబర్ 29న ఆయన హన్మకొండలో సెంట్రల్ ఆర్కియాలజీ అధికారులతో కలిసి వెయ్యి స్తంభాల గుడిని సందర్శించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఆలస్యంపై అసహనం వ్యక్తం చేశారు.

వరంగల్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా దృష్టిపెట్టిందని మంత్రి తెలిపారు."హెరిటేజ్ సిటీ, స్మార్ట్ సిటీ పథకాల కింద భారీ నిధులు విడుదల చేశాం. వెయ్యి స్తంభాల ఆలయంలో మండపం పునర్నిర్మించారు. భద్రాచలం అభివృద్ధికి రూ.50 కోట్లు, రామప్పకు రూ.150 కోట్లు కేటాయించాం" అని వివరించారు. ప్రసాద్ స్కీమ్ ద్వారా రామప్ప, భద్రాచలం, జోగులాంబ ఆలయాల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. మేడారం జాతర అంశాన్ని కేంద్ర ట్రైబల్ మరియు టూరిజం మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ పౌర్ణమి నాడు జరుగుతుంది.జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది.అయితే ఇప్పటివరకు ఈ అభ్యర్థనపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మ్యానుఫాక్చరింగ్

మిగితా 2వ పేజీలో

# మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

యూనిట్ (ఆర్ఎంయు) తెలమానికంగా నిలుస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం వరంగల్‌కు వచ్చిన మంత్రి కాజీపేట మండలం అయోధ్య పురంలో నిర్మిస్తున్న రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 2-3 ఏండ్లలో తెలంగాణ రైల్వే నెట్‌వర్క్ రూపు రేఖలు మారనున్నాయన్నారు. 2023 జులైలో ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ఈ యూనిట్ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయన్నారు. మొదటి దశలో రూ.521 కోట్లతో ఈ పనులను రైల్వే వికాస్ నిగం లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్) చేపట్టిందన్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని, వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభమవుతుందని చెప్పారు. 160 ఎకరాలలో ఈ యూనిట్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఈ ఫ్యాక్టరీని డే లైటింగ్ వుండే విధంగా ఫ్రీ లైటింగ్, ఫ్రీ వెంటిలేషన్‌తో నిర్మించారన్నారు. దీంతో విద్యుత్ ఆదా అవుతుందన్నారు. 16 కోచ్‌లతో కూడిన ఇఎంయు, ఎంఇఎంయులను రూపొందించనున్నారని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే వంద శాతం విద్యుద్దీకరణ పనులను పూర్తి చేశామన్నారు. ప్రమాదాలను నివారించే 'కవచ్' వంటి రక్షణ వ్యవస్థ మొదటగా మన దక్షిణ మధ్య రైల్వేలోనే అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి వంటి మూడు ప్రధాన టర్మినల్స్‌పై రైల్వే శాఖ ప్రధానంగా దృష్టి సారించిందన్నారు. ఆదిలాబాద్-ఆర్మూర్, హైద్రాబాద్-మెదక్, హైదరాబాద్-సిద్దిపేట మార్గాల్లో కొత్త రైల్వే లైన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొమురవెల్లికి నూతన రైల్వే లైన్‌ను నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు ఇవ్వడానికి వెనుకడుగు వేసినా ఎంఎంటీఎస్ రెండో దశను పూర్తి చేశామని చెప్పారు. హైదరాబాద్-యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ రైల్వే లైన్ మంజూరు చేసినట్టు తెలిపారు. జాతీయ రహదారులకు రూ.2,400 కోట్లు ఖర్చు పెడుతున్నామని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.1.20 లక్షల కోట్లు ఖర్చు పెట్టామన్నారు. వరంగల్-మంచిర్యాల 4లేన్ హైవేకు, కరీంనగర్-వరంగల్ హైవే పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. వీటికి రూ.2,400 కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను రూ.200 కోట్లతో చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఇప్పటికే రూ.30 కోట్లు విడుదల చేశామని, మరో రూ.30 కోట్లు త్వరలోనే ఇవ్వనున్నామని తెలిపారు.

త్వరితగతిన భూ సేకరణ పూర్తి చేసి ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు స్వాధీనపరిస్తే వెంటనే మామునూరు ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభిస్తామని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం 696 ఎకరాల భూమి ఎయిర్‌పోర్ట్ అధికారుల ఆధీనంలో వుందన్నారు. 280 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించడానికి ముందుకు వచ్చిందన్నారు.

# బలవంతపు వేలంపాట, ఏకగ్రీవాలు వద్దు

## మంత్రి జూపల్లి కృష్ణారావు




**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కొన్ని గ్రామాలలో వేలం పాటలు, బలవంతపు ఏకగ్రీవాలు జరగడం పట్ల రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి, ప్రజల స్వేచ్ఛకు, చైతన్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. సర్పంచ్ ఆశావహులు, ప్రజలతో ఉన్నవారు ప్రజా తీర్పు కోరాలని సూచించారు. ప్రజా స్వామ్య తీర్పుతో వచ్చే పదవులను వేలం పాట ద్వారా పొందే వ్యక్తులు నా దగ్గరకు రావద్దని అభిప్రాయపడ్డారు. పల్లెలు దేశ ప్రగతికి పట్టుకొమ్మలనీ, అలాంటి పల్లెల్లో ప్రజాస్వామ్యం పరిడవిల్లాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా ఇద్దరు వ్యక్తులు లేదా, ప్రజా తీర్పులపై విలువ లేని నాయకస్వామ్యం ప్రజల చైతన్యాన్ని కాలరాసే విధంగా వేలంపాటల ద్వారా పదవులు పొందడం ఏకగ్రీవం కాదన్నారు. ఈ చర్య ఆధిపత్యం చేసే వ్యక్తుల తీర్పు అవుతుందే కాని ఏకగ్రీవం కాదన్నారు. పౌరునికి ఓటు భారత రాజ్యాంగం కల్పించిన ఆయుధమని చెప్పారు. దానిని ఏకగ్రీవాల పేరుతో వేలంపాటలో నిర్వీర్యం చేయడం సరికాదని అనుకుంటున్నట్లు చెప్పారు. నిజమైన ఏకగ్రీవం ప్రజల ఏకాభి ప్రాయంతో ఆ నాయకుని ప్రజాసేవను గుర్తించి జరగాలి కానీ, ధనస్వామ్యపు వేలంపాటల ద్వారా కాదన్నారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# సీఎం స్వగ్రామం కొండారెడ్డిపల్లి సర్పంచ్ పదవి ఏకగ్రీవం

**బలగం టీవీ, హైదరాబాద్**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సీఎం స్వగ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవమైంది. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్ అయింది. మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీకి సిద్ధమైనప్పటికీ, సీఎం సొంత గ్రామం కావడంతో ఏకగ్రీవం చేయాలనే ఉద్దేశంతో గ్రామ పెద్దల సమక్షంలో ఆశావాహుల పేర్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి ఒప్పించారు. ఒకరిని సీల్డ్ కవర్ ద్వారా ఎంపిక చేయడంతో అందరూ ఒప్పుకున్నారు. సీఎం చిన్ననాటి మిత్రుడు వెంకటయ్యకు అవకాశం కల్పించడంపై పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ దీక్ష చరిత్రాత్మక ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ తోలుబొమ్మలు, గుజరాత్ కీలుబొమ్మలు, ఢిల్లీకి కప్పం కడుతూ సామంతులుగా ఉన్న వారితో ఎప్పటికైనా రాష్ట్రానికి ప్రమాదమని కాంగ్రెస్, బీజేపీలను ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణను కాపాడేది గులాబీ జెండా, కేసీఆర్ గళమే అని స్పష్టం చేశారు. యువతరం ఏడుతరాల చరిత్ర తెలుసుకోవాలని, లేకపోతే విలన్లే హీరోలుగా తప్పుదోవ పట్టిస్తారని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి, మళ్లీ పోటీ చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఫిరాయింపులను ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. ఉద్యమంలో పట్టువిడుపులతో ముందుకు సాగిన కేసీఆర్ చాణక్యం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, ఇందులో భాగంగా ఎన్నో పదవీ త్యాగాలు, ఎన్నో రాజీనామాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ సోయి లేని పార్టీలతో ఏనాటికైనా ప్రమాదమే అని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఫీనిక్స్ పక్షిలా మళ్లీ తిరిగి లేస్తుందని అన్నారు. ఉద్యమ పార్టీ, అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీగా ఏ స్థానంలో ఉన్నా బీఆర్ఎస్ ఎప్పటికీ ప్రజాపక్షమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, నగర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# ఎస్పీ బాలు విగ్రహావిష్కరణకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన శుభలేఖ సుధాకర్

**బలగం టీవీ, హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సినీ నటుడు శుభలేఖ సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. డిసెంబర్ 15 న రవీంద్రభారతి ఆవరణలో ప్రముఖ గాయకుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ముఖ్యమంత్రి ని ఆహ్వానించారు. రవీంద్రభారతి ఆవరణలో విగ్రహ ఏర్పాటు కోసం అనుమతించినందుకు ఈ సందర్భంగా శుభలేఖ సుధాకర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబం తరపున ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు.

# ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ సమస్య ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లలో: 25 విమానాల్లో 4కి అప్‌డేట్

ప్రభావం ఉన్నప్పటికీ ఇండిగో, ఎయిర్ ఇండియా ఇప్పటివరకు ఒక్క విమానాన్నీ రద్దు చేయలేదు. అయితే లిలిఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 8 సర్వీసులలిలి ఆలస్యంగా నడిచాయి.

సిస్టమ్ అప్‌డేట్ పనులు కొనసాగుతున్నందున షెడ్యూళ్లలో స్వల్ప మార్పులు, ఆలస్యాలు తప్పవచ్చని ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ముందుగానే ప్రయాణికులకు తెలిపాయి. దేశంలోని విమానాశ్రయాల్లో కార్యకలాపాలు సజావుగా సాగేందుకు డీజీసీఏ ప్రత్యేక మానిటరింగ్ ఏర్పాటు చేసింది. అన్ని ఎయిర్‌లైన్స్‌తో సమన్వయం చేసుకుంటూ అప్‌డేట్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించినట్టు అధికారులు తెలిపారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు పూర్తయ్యే వరకు ఏ320 ఆపరేషన్లపై ఒత్తిడి కొనసాగే అవకాశముంది.

# సాగర్ టు శ్రీశైలం లాంచి ప్రయాణం

**బలగం టీవీ, హైదరాబాద్**

నాగార్జునసాగర్ నుంచి కృష్ణానదిలో శ్రీశైలంకు లాంచి ప్రయాణాన్ని శనివారం తెలంగాణ టూరిజం వాటర్ ఫ్లూయిట్ జనరల్ మేనేజర్ మాన్య ప్రారంభించారు. వారం రోజుల కింద సాగర్ నుంచి శ్రీశైలానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ లాంచి ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించినా కొన్ని కారణాల చేత వాయిదా పడింది. శనివారం 30 మంది ప్రయాణికులతో సాగర్ నుంచి బయలేదిన టూరిజం లాంచి సాయంత్రానికి శ్రీశైలం చేరుకుంది. శ్రీశైలం వెళ్లిన ప్రయాణికులు తిరిగి ఆదివారం సాయంత్రం నాగార్జునసాగర్‌కు చేరుకుంటారు. మొదటిసారిగా శ్రీశైలం వెళ్తున్న లాంచిలో జీఎం మాన్య, సాగర్ లాంచి యూనిట్ మేనేజర్ హరి, టూరిజం అధికారులు రాజేష్ తదితరులు కూడా వెళ్లారు.

# ఓటరు మేలుకో!

**బలగం టీవీ, ఆలేరు**

వస్తున్నాయి పంచాయతీ ఎన్నికలు
వస్తున్నారు నవాబులు.
నాయకుల మాటలు అందని
ద్రాక్షా గుత్తులు అని గుర్తుంచుకో.
సాన పెట్టు నీ ధీమాకు.
ముందు నుయ్యి వెనుక గొయ్యి
కండ్లు తెరచి ఓటు వెయ్యి.
మద్యానికి బానిసై భవిష్యత్
మరిచిపోకు.
డబ్బుకు ఓటు హక్కును దాసోహం
చేయకు.
నాయకుల మాయ మాటలు విని
ఆగమాగం కాకు అరిగోస పడకు
దారి తప్పి బురదలో కూరకు.
ఎన్నికల ముందు దండాలు పెడతారు
ఎన్నికల తరువాత మంట పెడతారు.
ఇది కవిత కాదు కలత
ముందు తరాల భవిత.
ఓటు హక్కును సద్వినియోగం
చేసుకోవాలని కోరుకుంటూ%.

రచన : మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
డైరెక్టర్, యాదాద్రి భువనగిరి జిలా



# కారు ఢీకొని వాటర్ ట్యాంకర్ డ్రైవర్ మృతి

**బలగం టీవీ, హైదరాబాద్**




కారు ఢీకొని వాటర్ ట్యాంకర్ డ్రైవర్ మతి చెందిన సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండి సంతోష్ కుమార్(44) తన భార్య మంజుల, కుమారునితో కలిసి కొంతకాలంగా ఉప్పల్‌లోని తిరుమల మెడోస్ కాలనీలో నివాసమంటున్నాడు. సంతోష్ స్టాన్లీ ఇంజినీరింగ్ కళాశాలలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే రాత్రి సమయాల్లో వాటర్ ట్యాంకర్ నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా శుక్రవారం రాత్రి 8:30 నిమిషాలకు వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. శనివారం ఉదయం అతను కూకట్‌పల్లి నుంచి మియాపూర్ మార్గంలో టీఎస్12 యూడీ8852 నెంబర్ గల వాటర్ ట్యాంకర్‌ను ట్రాఫిక్ సంబంధిత జాగ్రత్తలు తీసుకుని ఆపాడు. కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్‌లోని వాటర్ సంపును నింపుతుండగా వెనుక నుంచి హోండా వెర్నా కారు (టీఎస్12 ఈడబ్ల్యూ8088) అతన్ని ఢీకొట్టింది. దాంతో సంతోష్ మృతి చెందాడు. అనంతరం వాటర్ ట్యాంకర్ యజమాని వెంకట్ ద్వారా సమాచారం తెలుసుకున్న సంతోష్ కుమార్ భార్య కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సాయి కిరణ్ అనే వ్యక్తి కారును అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి తన భర్త మరణానికి కారణమయ్యాడని ఆవేదన వ్యక్తం చేసింది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరం..

- **స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు**

**డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత హెచ్చరిక**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

శుక్రవారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత రాజన్న సిరిసిల్ల అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా పిసిపిఎన్డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత మాట్లాడుతూ.. జిల్లాలో 27 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ నమోదు చేయబడినవని, ప్రతి నెల 8 స్కానింగ్ కేంద్రాలు తనిఖీ చేస్తున్నామని తెలుపుతూ, గర్భస్థ శిశులింగ నిర్ధారణ నేరమని, ఉల్లంఘనకు పాల్పడిన 3 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 10,000 రూపాయల జరిమానా విధిస్తామని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు, రేడియాలజిస్ట్ లను ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రి స్కానింగ్



కేంద్రాలలో ఫారం ఎఫ్ తప్పనిసరిగా నింపి, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయమునకు ప్రతి నెల5 తేదీన పంపించవలసిందిగా, లేనియెడల పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని సూచించారు.

ఈ సమావేశంలో డాక్టర్ అనిత, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్జీవో ప్రెసిడెంట్ చింతోజు భాస్కర్, అరవింద్ లు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా మాజీ మావోయిస్టు నాయకురాలు పోటీ

**బలగం టీవీ, కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక మాజీ మావోయిస్టు నాయకురాలు సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నారు. కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల జ్యోతి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. 2005లో దళ సభ్యురాలిగా చేరిన జ్యోతి, అనతికాలంలోనే జిల్లా కమిటీ సభ్యురాలి స్థాయికి, రాష్ట్ర ప్రెస్ ఇన్‌చార్జిగానూ బాధ్యతలు చేపట్టారు. సుమారు 19 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన నేరెళ్ల జ్యోతి, ఇప్పుడు తన సొంతూరి నుంచే సర్పంచ్‌గా బరిలోకి దిగారు. అయితే, అనారోగ్య కారణాల వల్ల 2023లో ఆమె కరీంనగర్ ఎస్పీ ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో శివంగలపల్లి సర్పంచ్ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. దీంతో తనకు ప్రజాసేవ చేసే అవకాశం లభించిందని భావించిన జ్యోతి, ఎన్నికల బరిలో నిలిచేందుకు నిర్ణయించుకున్నారు. మావోయిస్టుగా ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యలపైనే పోరాడానని, ఇప్పుడు సర్పంచ్‌గా గెలిచి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే పోటీ చేస్తున్నానని ఆమె తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికై బీజేపీ అభ్యర్థులను గెలిపించండి..



**బీజేపీ సీనియర్ నాయకులు మాజీ మేయర్ సునీల్ రావు**

**బలగం టీవీ, గంగాధర**

గ్రామ పంచాయతీల అభివృద్ధి చెందాలంటే గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికలులలో బిజెపి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని, తద్వారా గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు కావాలని పార్టీ సీనియర్ నాయకులు కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో గంగాధర మండల బిజెపి శాఖ అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ఆ ధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి తన ఎంపీ కోటా నిధుల నుండి పది లక్షలు గ్రామం అభివృద్ధికి కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సునీల్ రావు గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఖజానా ఖాళీగా ఉన్నది. అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని చెప్పుతున్నారని సునీల్ రావు విమర్శించారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి కార్యక్రమం తీసుకున్న కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే చేపట్టడం జరుగుతుందన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సహకారంతో గంగాధర మండలంలో వివిధ గ్రామాలలో దాదాపుగా మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, రాబోవు రోజుల్లో సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే మరింత నిధులతో గ్రామాల అభివృద్ధి చేయడం కోసం బండి సంజయ్ కుమార్ కృషి చేస్తారని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాల ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, సడక్ యోజనలో గ్రామీణ రహదారులు, జాతీయ రహదారులు 15వ ఆర్థిక సంఘం నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని సునీల్ రావు తెలిపారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించడం ద్వారానే సాధ్యమని సునీల్ రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, పెంచాల రాములు వొడ్నాల రాజు, హర్ష రాజు, వీరేందర్ రెడ్డి, దయ్యాల ప్రణయ్, బిజెపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 8వ రాష్ట్ర జూనియర్ వాలీబాల్ క్రీడోత్సవాలు ప్రారంభం..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

8వ రాష్ట్ర జూనియర్ వాలీబాల్ బాలబాలికల క్రీడోత్సవాలకు సిరిసిల్ల మినీ స్టేడియం వేదిక కానున్నది. రేపటినుండి అట్టహాసంగా క్రీడలు ప్రారంభమవుతుండగా ఎందుకై మినీ స్టేడియం అన్ని రంగులతో సిద్ధమైంది. ధార్మిక కార్మిక క్షేత్రమైన సిరిసిల్లాలో 8వ రాష్ట్ర జూనియర్ వాలీబాల్ బాలబాలిక క్రీడోత్సవాలు సిరిసిల్ల చేన్నమనేని వెంకట్రావు సర్దేశాయి మినీ స్టేడియంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రేపటి నుండి అట్టహాసంగా ప్రారంభం కానున్న ఈ వాలీబాల్ క్రీడలకు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు పూర్తయ్యాయి. మినీ స్టేడియంలో ఇప్పటికే నాలుగు కోర్టులు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు





చేశారు. తెలంగాణలోని పాత పది జిల్లాల నుండి క్రీడాకారులు ఈ క్రీడోత్సవంలో పాల్గొంటుండగా ఇప్పటికే క్రీడాకారులు మినీ స్టేడియానికి తరలివస్తున్నారు. సుమారు 500 మంది క్రీడాకారులతో జరిగే ఈ క్రీడోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. డే అండ్ నైట్ క్రీడా పోటీలు జరిగేలా లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు.వివిధ జిల్లాల నుండి విచ్చేసిన విద్యార్థులకు వసతి సౌకర్యంతో పాటు భోజన సౌకర్యం ఉదయం అల్పాహారం అందించేందుకు ఏర్పాటు చేశారు. అత్యంత ఉత్సాహంగా జరిగే ఈ క్రీడోత్సవాలను తిలకించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ప్రజలు భారీగా తరలిరావాలని వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెన్నమనేని శ్రీ కుమార్ పిలుపునిచ్చారు.

# గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

- **దరఖాస్తుకు డిసెంబర్ 31 చివరి తేదీ..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గిరిజన విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం త్వరగా దరఖాస్తు చేయాలని, చివరి తేదీ: డిసెంబర్ 31, 2025 అని రాజన్న సిరిసిల్ల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పత్రికా ప్రకటన ప్రకారం, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ఎం.పి.పి, జెడ్.పి.పి, మున్సిపాలిటీస్ మరియు ఎయిడెడ్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లకు మరియు ప్రధానోపాధ్యాయులకు ముఖ్య గమనిక. పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు న్యూ స్కీం పథకం కింద స్కాలర్‌షిప్‌లు అందించబడతాయి. 9వ తరగతి మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన పథకం కింద స్కాలర్‌షిప్‌లు అందించబడతాయి.

ప్రిన్సిపాల్స్/ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలోని అర్హులైన గిరిజన విద్యార్థుల వివరాలను ePass లాగిన్ లో రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేయాలి. చివరి తేదీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను డిసెంబర్ 31, 2025 లోపు పూర్తి చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత, సంబంధిత హార్డ్ కాపీలను త్వరితగతిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, కరీంనగర్ వారికి సమర్పించాలి. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం పని వేళల్లో 95026 64044 నంబర్‌కు సంప్రదించగలరు.



# ఆర్ఓ కేంద్రాలు, ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలు, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి, వట్టిమల్ల ఆర్ఓ కేంద్రాలు, ఫాజుల్ నగర్ ఎస్ఎస్ టీ, రుద్రంగి ఆర్ఓ, ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఆయా ఆర్ ఓ కేంద్రాల్లో నామినేషన్లు, హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ల్లో రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి, ఎంపీడీఓ లు నటరాజ్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.



# చరిత్రలో నిలిచిపోయే రోజు దీక్ష దివాస్

**వేములవాడ పట్టణంలో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణమైన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కెసిఆర్ గారు ఆనాడు 2009 నవంబర్ 29న ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ వచ్చుడో సచ్చుడో అన్న నినాదంతో ముందుకు వెళ్లి రాష్ట్రాన్ని తీసుకువచ్చారు ఆనాటి గుర్తులను ఈరోజు దీక్ష దివాస్ కార్యక్రమం చేసుకుంటూ తెలంగాణ తల్లికి అమరవీరుల స్థూపం వద్ద వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కెసిఆర్ గారు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్రం రావడానికి తమ ప్రాణ త్యాగాలను అర్పించిన పరులకు నివాళులర్పించి జై తెలంగాణ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రవి గార్లు పట్టణ కార్యదర్శి కందుల (కాంతి కుమార్ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు శీకాంత్‌గౌడ్ రామ రావు సదానందం వెంకన్న కొండ కనుకయ్య నీలం శెఖర్ కమలాకర్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి మల్లెశం మైనార్టీ నాయకులు పాషా బాబా యూత్ వింగ్ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# డబ్ల్యూపీఎల్ 2026 షెడ్యూల్ విడుదల

- జనవరి 9న ముంబయి వర్సెస్ బెంగళూరుతో ఆరంభం
- నవీ ముంబయి-వడోదరలో జరగ నున్న

**ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు**

**బలగం టీవీ, హైదరాబాద్**

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ బోర్డు విడుదల చేసింది. జనవరి 9న ప్రారంభమయ్యే ఈ టోర్నీలో తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య నవీ ముంబయిలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియంలో జరగనుంది. నవంబర్ 29న బీసీసీఐ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన మేగా వేలం సందర్భంగా లీగ్ చైర్మన్ జయేష్ జార్జ్ తేదీలు, వేదికలు వెల్లడించిన విషయం తెలిసిందే.

**రెండు దశల్లో మ్యాచ్‌లు**

మొదటి దశ: జనవరి 9 – జనవరి 17 (నవీ ముంబయి)

రెండో దశ: జనవరి 19 – ఫిబ్రవరి 5 (వడోదర)

ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 5న వడోదరలో జరుగుతుంది.




**20 లీగ్ మ్యాచ్‌లు– 2 డబుల్ హెడర్స్**

ఈ సీజన్‌లో లీగ్ దశలో మొత్తం 20 మ్యాచ్‌లు ఉంటాయి. కేవలం రెండు మాత్రమే డబుల్ హెడర్ మ్యాచ్‌లుగా నిర్వహించనున్నారు.

ఎలిమినేటర్: ఫిబ్రవరి 3

ఫైనల్: ఫిబ్రవరి 5

పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండో, మూడో స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్‌లో తలపడాలి.

2023లో ముంబయి ఇండియన్స్ తొలి చాంపియన్‌గా నిలవగా, 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్‌ను గెలుచుకుంది. 2026 సీజన్‌లో ఏ జట్టు ట్రోఫీ ఎగరేసుకెళుతుందో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

# వన్డేల్లోనైనా భారత్ గెలిచేనా..?

- నేటి నుంచి దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్
- కెప్టెన్‌గా రాహుల్
- బరిలోకి రోహిత్, కోహ్లీ

**బలగం టీవీ, హైదరాబాద్**

టీమిండియా క్రికెట్ జట్టు దాదాపు 25 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో టెస్టు సిరీస్‌ను 2–0 తేడాతో కోల్పోయింది. కోల్‌కతా టెస్టులో 30 పరుగుల తేడాతో ఓడిపోయన భారత జట్టు, గువహటి టెస్టులో ఏకంగా 408 రన్స్ డిఫరెన్స్ తో పరాజయం పాలైంది. కాగా, నవంబర్ 30వ తేదీ నుంచి (ఆదివారం) సౌతాఫ్రికాతో 3 వన్డేల సిరీస్ స్టార్ట్ కానుంది. జార్ఖండ్ లోని రాంచీ వేదికగా మొదటి వన్డే మ్యాచ్ జరగనుంది. ఇక, ఈ మ్యాచ్ కి టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ రీ ఎంట్రీతో జట్టు బలంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో భారత జట్టు, సఫారీపై వన్డే సిరీస్ గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

అయితే, అనుభవజ్ఞులైన ఈ ఇద్దరు దిగ్గజాలు జట్టులోకి రావడంతో మొత్తం బ్యాటింగ్ లైన్‌అప్‌కు కొత్త ఉత్సాహం వచ్చిన ట్లైంది. రోహిత్ శర్మ ఓపెనింగ్ స్థానంలో పవర్‌ప్లే ఓవర్లలో దూకుడైన బ్యాటింగ్ తో సాలిడ్ స్టార్ట్‌ను అందిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అలాగే, స్పిన్ ని సమర్థవంతంగా ఎదుర్కొనే అతని నైపుణ్యం మిడిల్ ఓవర్లలో కీలకం కానుంది. మరోవైపు, విరాట్ కోహ్లీ



వన్‌డౌన్ లో బ్యాటింగ్ కి రావడం జట్టు మిడిల్ ఆర్డర్ పై కాస్త ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే, సౌతాఫ్రికా బౌలింగ్ ను సమర్థవంతంగా ఎదుర్కోనే శక్తి అతడికి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్, కోహ్లీ అనుభవం టీమిండియాకు ప్లస్ పాయింట్‌గా నిలవనుంది. ఈ ఇద్దరు ఆటగాళ్ల రాణిస్తే జట్టు సునాయసంగా విజయం సాధిస్తుంది అని అభిమానులు అనుకుంటున్నారు.

ఇక రెగ్యులర్ కెప్టెన్ శుభమన్ గిల్, శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమయ్యారు. మహమ్మద్ షమి, బుమ్రా, సిరాజ్ లాంటి సీనియర్ పేసర్లలో ఒక్కరూ లేకుండా ఒక పెద్ద జట్టుతో భారత్ వన్డే సిరీస్ ఆడుతుండడం చాలా ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న సౌతాఫ్రికాను భారత యువ పేసర్లు ఏ మేరకు కట్టడి చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.

**కెప్టెన్‌గా రాహుల్**

కెప్టెన్ గిల్ గైర్హాజరులో సీనియర్ ఆటగాడు రాహుల్ జట్టును నడిపించ నున్నాడు. రోహిత్‌కుతో యశస్వీ జైస్వాల్



ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నాడు. తర్వాత విరాట్ రానున్నాడు. తిలక్ వర్మ, రిషభ్ పంత్, రాహుల్‌తో పటిష్ఠ బ్యాటింగ్ లైనప్ ఉంది. మరో సీనియర్ రవీంద్ర జడేజాకు తుది జటులో చోటు ఖాయం కాగా, అతడికి తోడు మరో ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్ సుందర్ లేదా నితీశ్ కుమార్ రెడ్డిని ఎంచుకునే అవకాశం ఉంది.



# ఫైనల్‌కు కిడాంబి శ్రీకాంత్

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రతిష్ఠాత్మక సయ్యద్ మోడీ ఇంటర్నేషలో కిడాంబి శ్రీకాంత్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీస్‌లో భారత్‌కే చెందిన మిథున్ మంజునాథన్‌ను ఓడించి టైటిల్ పోరుకు సిద్ధమయ్యాడు. ఈ టోర్నీలో సంచలన విజయాలతో వార్తల్లో నిలి చిన యువ షట్లర్ తన్వీ శర్మకు మాత్రం చుక్కెదురైంది. మరో భారత అమ్మాయి ఉన్నాటి హుడా సైతం సెమీఫైనల్లోనే ఇంటిదారి పట్టింది.

సయ్యద్ మోడీ ఇంటర్నేషన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత స్టార్ కిడాంబి శ్రీకాంత్ జోరు కొనసాగుతోంది. తొలి రౌండ్ నుంచి చెలరేగి ఆడుతున్న అతడు.. సెమీస్‌లోనూ విజృంభించగా మితున్ మంజునాథన్ చేతులెత్తేశాడు. తొలి సెట్ 21-15తో గెలుపొందిన శ్రీకాంత్‌కు మితున్ గట్టిపోటీనిస్తూ రెండో సెట్ కైవసం చేసుకున్నాడు. కానీ, నిర్ణయాత్మక మూడో సెట్‌లో మాత్రం మాజీ ఛాంపియన్ ధాటికి మితున్ నిలువలేకపోయాడు. 21-13తో చివరి సెట్ గెలుపొందిన శ్రీకాంత్ టైటిల్ పోరులో తనకంటే తక్కువ ర్యాంకర్ జేసన్ గునవాన్‌ను ఢీకొట్టనున్నాడు.

# జనవరి 1న ‘నువ్వు నాకు నచ్చావ్’ 4కే రీ-రిలీజ్




**బలగం టీవీ, హైదరాబాద్**

తెలుగు సినిమా చరిత్రలో ఆల్‌టైమ్ క్లాసిక్‌గా నిలిచిన వెంకటేష్, ఆర్తి అగర్వాల్ నటించిన ‘నువ్వు నాకు నచ్చావ్’ చిత్రం ఇప్పుడు 4కే క్వాలిటీతో తిరిగి ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ అభిమానులకు ఇది ప్రత్యేకమైన కొత్త సంవత్సరం కానుకగా నిలిచే అవకాశం ఉంది. చిత్రబృందం సమాచారం మేరకు, రీ–రిలీజ్‌ను జనవరి 1నగా ఖరారు చేసింది. తెలుగు రాష్ట్రాలకే కాకుండా ఆస్ట్రేలియా, యూరప్, యూకే తదితర దేశాల్లో కూడా ఈ క్లాసిక్ రీ–రిలీజ్ కానుంది.త్రివిక్రమ్ శ్రీనివాస్ రాసిన అద్భుతమైన డైలాగులు, హాస్యం ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిపాయి. వెంకటేష్ సహజ నటన, హాస్య టైమింగ్, కుటుంబ కథాంశానికి ప్రాణం పోసిన తీరు సినిమాకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి. దర్శకుడు కే. విజయ భాస్కర్ శాంతమైన టేకింగ్, త్రివిక్రమ్ కథా బలం కలగలిసి ఈ చిత్రాన్ని ఎవర్‌గ్రీన్ హిట్‌గా నిలబెట్టాయి.స్రవంతి రవికిషోర్ నిర్మించిన స్రవంతి మూవీస్ బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రాన్ని ఇప్పుడు అదే సంస్థ 4కే వెర్షన్‌లో మరోసారి థియేటర్లకు తీసుకురాబోతోంది. కోటి అందించిన సంగీతం ఈ సినిమాకు అదనపు శోభను తెచ్చింది. రీ–రిలీజ్‌ను పురస్కరించుకుని హ్యాష్‌ట్యాగ్‌లతో తమ జ్ఞాపకాలు, ఫేవరెట్ డైలాగులు సోషల్ మీడియాలో పంచుకోవాలని చిత్ర యూనిట్ అభిమానులను కోరింది.

# శ్రీ విష్ణు నా అప్పులనీ తీర్చేశాడు..

**బలగం టీవీ, హైదరాబాద్**




తెలంగాణ నేపథ్యంలో వాస్తవిక అంశాలతో కూడిన సినిమాలు తీసే దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వారిలలో వేణు వుడుగుల ఒకరు. నీది నాది ఒకే కథ(2018), విరాట పర్వం ఇలా తీసింది రెండు చిత్రాలే అయిన మంచి దర్శకుడిగా స్థానాన్ని నిలుపుకున్నాడు. తాజాగా అతడి నిర్మాణంలో వచ్చిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం సూపర్‌హిట్‌ను అందుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. తన మొదటి సినిమా హీరో శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుని ఇటీవల భావోద్వేగానికి లోనయ్యారు. శ్రీవిష్ణు కథానాయకుడిగా వేణు దర్శకత్వంలో వచ్చిన చిత్రం ‘నీది నాది ఒకే కథ’ (2018). ఈ సినిమా సమయంలో తన ఆర్థిక ఇబ్బందుల గురించి వేణు తాజాగా మాట్లాడుతూ.. నా మొదటి సినిమా ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు, నేను కొన్ని తీవ్రమైన ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నాను. అప్పులు చాలా ఉండేవి. ఒకరోజు నన్ను శ్రీవిష్ణు చూసి ఎందుకు మీరు ఇలా ఉంటారు ఎప్పుడు ఏదో బాధతో అని అడిగాడు. ఏమైన అప్పులు ఉన్నాయా అంటూ తెలుసుకున్నాడు. నేను కూడా చిన్న చిన్నవే అంటూ చెప్పాను. దీంతో నా పరిస్థితి తెలుసుకున్న శ్రీ విష్ణు ఆ మరుసటిరోజే నాకున్న అప్పులన్నీ తీర్చేశాడు. ఆయనకు ఏం అవసరం ఇది చేయడానికి.. అయిన కూడా చేశాడు. ఆరోజు శ్రీవిష్ణు చేసిన సహాయాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నా సినిమాకు కేవలం హీరో మాత్రమే కాదు, నా కష్టకాలంలో నాకు అండగా నిలబడిన ఒక దైవంగా భావిస్తాను అంటూ వేణు చెప్పుకోచ్చాడు.

# రూ.2 లక్షలకు ‘అఖండ 2’ టికెట్ కొన్న అభిమాని!

**బలగం టీవీ, హైదరాబాద్**




నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ‘అఖండ 2’పై అభిమానుల్లో ఏ స్థాయిలో అంచనాలు ఉన్నాయో చెప్పడానికి ఈ ఒక్క సంఘటన చాలు. జర్మనీకి చెందిన ఓ ఎన్ఆర్ఐ అభిమాని ఈ సినిమా టికెట్‌ను ఏకంగా రూ. 2 లక్షలు పెట్టి కొనుగోలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ‘అఖండ 2’ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో నివసించే రాజశేఖర పర్ణపల్లి అనే బాలయ్య వీరాభిమాని, తన అభిమాన హీరో సినిమా కోసం ఏకంగా రూ. 2,00,000 చెల్లించి ఒక టికెట్‌ను దక్కించుకున్నారు. సాధారణంగా అభిమానం ప్రదర్శించడానికి ఎన్నో మార్గాలు ఉంటాయి. కానీ, ఒకే టికెట్ కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం నందమూరి బాలకృష్ణకు ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అరుదైన విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. దీంతో ఈ వార్త ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.



# అల్లు అర్హాకు అరుదైన గౌరవం

- యంగెస్ట్ చెస్ ట్రైనర్‌గా నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

**బలగం టీవీ, హైదరాబాద్**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూతురు అల్లు అర్హా చిన్న వయసులోనే అద్భుత ప్రతిభను చూపించి అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అత్యంత చిన్న వయ సులో యంగెస్ట్ చెస్ ట్రైనర్గా గుర్తింపు పొందుతూ నోబుల్ బుక్ ఆఫ్ రికార్డ్లో స్థానం సంపాదించింది. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే అల్లు అర్హా 30 చెస్ పజిల్స్ను పరిష్కరించడం మాత్రమే కాకుండా, వాటిని ఏకంగా 50 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విజయవంతంగా నేర్పించింది. ఇంత చిన్న వయసులో ఇలాంటి నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో రికార్డు సంస్థ ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది.